
ప్రజాశక్తి
మంగళవారం 10 డిసెంబర్ 2024 5
శ్రీ సత్యసాయి





ట్రాన్స్‌కో డిఈ కార్యలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కాలోని వాసులు



చిరువ్యాపారులపై..
విద్యుత్ బాదుడు..!

రాష్ట్ర ప్రభుత్వం చిరువ్యాపారులపైనా విద్యుత్ బాదుడు మోపింది. అసలే వాణిజ్య విద్యుత్ ఛార్జీల భారం అధికమని ఇబ్బందులు పడుతున్న వారిపై సర్దుబాటు, ట్రూఅప్‌ల భారాలను వేసింది. గత నెలలోనే ఒక సర్దుబాటు, ట్రూప్ ఛార్జీల భారాన్ని వేయగా, డిసెంబరులో మరో సర్దుబాటు ఛార్జీని వేసింది. ఒక్కో వినియోగదారుడిపై రూ.500కుపైగానే భారం వేసింది. ఈ బాదుడు చూసి వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీల మోత
- గత నెలతో పోలిస్తే అధికంగా బిల్లులు
- ప్రభుత్వ తీరుపై చిరువ్యాపారుల అసహనం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



గృహాలపైనే కాకుండా వాణిజ్య సర్వీసులపైనా అదనపు భారాలు వేయడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. కోవిడ్ సమయం నుంచి వ్యాపారాలు దెబ్బతిని ఉన్నాయి. ఇవి చాలావన్నట్టు అదనంగా విద్యుత్ భారాలు వేయడం పట్ల చిరువ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి భారాలను తగ్గించాలని కోరుతున్నారు.

రూ.682 అదనం

అనంతపురం నగరంలోని పాతూరులో పిండిమిషన్ నిర్వహించుకుంటున్న వ్యాపారి బిల్లు చూస్తే ఈ ఒక్క నెలలోనే అదనపు భారం రూ.682 పడింది. నగరంలోని సర్వీసు నంబరు 7112101019932 ఉంది. పరిశ్రమల కనెక్షన్ కింద ఈ సర్వీసు ఉంది. 498 యూనిట్లు నెల రోజుల వ్యవధిలో వినియోగించారు. దీనికి సంబంధించి ఎలక్ట్రికల్ ఛార్జీలు రూ.3651 అయింది. దీనికి అదనంగా ఫిక్స్‌డ్ ఛార్జీల పేరుతో రూ.825, కస్టమర్ ఛార్జీ పేరుతో రూ.63, ఎలక్ట్రికల్ డ్యూటీ రూ.498 వేశారు. ఇవి కాకుండా ఎఫ్‌పిపిసిఎ 2022-24కు సంబంధించి రూ.239.31, ఎఫ్‌పిపిసిఎ 2024-10 కింద రూ.254, ట్రూఅప్ ఛార్జీ రూ.188.44 , సర్‌ఛార్జీ రూ.150 ఇలా అన్ని రకాల ఛార్జీలు కలిపి రూ.5872 బిల్లు వచ్చింది. ఇందులో సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలదే రూ.682 ఉంది. అసలు బిల్లుతో పోలిస్తే అదనంగా కట్టాల్సింది రూ.2221 ఉంది. రోజురోజుకూ ఈ రకంగా భారాలు వేస్తూపోవడం ఇబ్బందికరంగా ఉందని వినియోగదారుడు మోహమ్మద్ అలీ ఆవేదన వ్యక్తం చేశాడు .

గత నెల 412... ఇప్పుడు రూ.712..!
రినాస్, టీ కొట్టు నిర్వాహకుడు

గత నెలలో రూ.412 విద్యుత్ ఛార్జీ రాగా, ఈనెల రూ.712 బిల్లు వచ్చిందని అనంతపురం నగరంలో టీ కొట్టు నిర్వాహకుడు రినాస్ తెలిపాడు. రూ.108కుపైగా ఇంధన సర్దుబాటు రూపంలో వేశారని, ఇప్పటికే గ్యాస్, పంచదార, టీపొడి ధరలు పెరిగాయని, వీటికి తోడు విద్యుత్ బారాలు పెరగడం అదనపు భారమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. దాదాపు రూ.300లకుపైగా ఈ ఒక్క నెలలోనే అదనపు బిల్లు వచ్చిందని ఆయన తెలిపాడు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ సమీపంలోని కొల్లకుంట వద్ద ఏర్పాటు చేసుకున్న సిపిఎం కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ డిమాండ్ చేశారు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు ట్రాన్స్ కో డిఈ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. డిఈ అందుబాటులో లేక పోవడంతో ఇంతియాజ్ ఫోన్‌లో మాట్లాడారు. డిఇ వచ్చేంత వరకు కార్యాలయం వద్ద ఆందోళన కొనసాగించారు. డీఈ భూపతి మధ్యాహ్నం కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ గత 11 నెలల క్రితం సొంతిళ్లు లేని నిరుపేదలు దాదాపు 450 కుటుంబాలు ప్రభుత్వ భూమిలో తాత్కాలిక గుడిసెలను వేసుకుని జీవనం చేస్తున్నారని చెప్పారు. ఈ స్థలంపై కొంత మంది కన్నేసి అధికారులను అడ్డం పెట్టుకుని వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించాలని గుడిసెలను తొలగించారన్నారు.. నివాసం లేని నిరు పేదలు మళ్లీ అక్కడే తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకుని జీవనం చేస్తున్నారని చెప్పారు. అక్కడ విద్యుత్ సౌకర్యం లేక వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాములతో పాటు విష కీటకాలు ఎక్కువ ఉన్న నేపథ్యంలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికార పార్టీ నేతల అండదండలతో డీఈ కావాలనే కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు తహశీల్దార్‌తో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పడం చూస్తుంటే కాలయాపన చేయడం తప్పా మరొకటి కాదన్నారు. కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెడ్పీ.శ్రీనివాసులు, రమణ, రాము, రామకృష్ణ, బాబావలి, రాయుడు, నరసింహ, జ్యోతమ్మ, లక్ష్మి దేవి, రామాంజి, నశీంతాజ్‌తో పాటు పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.

లగోరి పోటీల్లో సత్యసాయి క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం



పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

2వ రాష్ట్ర స్థాయి లగోరి పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా క్రీడాకారుల ప్రతిభ కనబరిచారు. కర్నూలు జిల్లా డోన్‌లో జరిగిన 2వ రాష్ట్రస్థాయి లగోరి పోటీల్లో సత్యసాయి క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, లగోరి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట బాదులు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి రాజేశ్వరి, జాహ్నవి, నవ్య శ్రీ, మోక్షిత, లిఖిత, అయేషా, ప్రియాంక, నికిత, దీక్ష, హారిక, సాహిత్య, చంద్రకళ, తన్విత రెడ్డిలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచారు. క్రీడాకారులను శ్రీ సత్య సాయి జిల్లా లగోరి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బంగారు చంద్ర, కోచ్ లు శైలజ, సాయి స్వరూప్, ఇర్ఫాన్, అశ్వర్థ నారాయణ, ఆంజనేయులు, చంద్రశేఖర్ యాదవ్, సుబ్బారెడ్డి, జనార్దన్ రెడ్డిలు అభినందించారు. క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులకు దాతలు సహకరిస్తే త్వరలో ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.



బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న మోహన్‌గాంధీ

బ్రెడ్లు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-కదిరి టౌన్

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కదిరిలో కాంగ్రెస్ నాయకులు చిలమత్తూరు మోహన్ గాంధీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను సోమవారం పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ గాంధీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేశంలో నియంత పాలన కార్పొరేటర్ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ అధికారంలోకి రానుందన్నారు. ప్రస్తుతం దేశానికి కాంగ్రెస్ పాలన అవసరం అన్నారు. ప్రధాని పదవిని సైతం త్యాగం చేసిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలకష్ణ, ఖుదబాకష్ అస్రఫ్, నీలోఫర్, షేక్ షవకత్ అలీ ఖాన్, చంద్ర, రాఘవ, ప్రశాంత్, షాహిద్, బాబా, జాఫర్ పాల్గొన్నారు.

11,12న రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ పర్యటన

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి ఈనెల 11, 12వ తేదీల్లో జిల్లాలో పర్యటిస్తారని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. ఫుడ్ కమిషన్ ఛైర్మన్ పర్యటనపై ముందస్తు ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పౌర సరఫరాల కార్యక్రమాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. 11, 12 తేదీల్లో కదిరి, ఒడిసి, పెనుకొండ, గోరంట్ల, హిందూపురం, సోమందేపల్లి, లేపాక్షి మండలాల్లో ఛైర్మన్ పర్యటిస్తారన్నారు. అంగనవాడీ కేంద్రాలను, మధ్యాహ్న భోజన పథకాన్ని, పెట్రోల్ బంకులను పరిశీలిస్తారన్నారు. ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, తూనిక కొలతలు, ఫుడ్ కమిటీ అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఇఒ కృష్టప్ప, డిఎంహెచ్‌ఒ మంజువాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, ఐసిడిఎస్ పీడీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-హిందూపురం

అయ్యప్ప స్వామి మాల ధరించే భక్తుల సౌకర్యార్థం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయ అన్నదాన భవనంలో నిర్వహించే అన్నదానానికి ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేవినహళ్లి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ ఆయూబ్, నాయకులు దుర్గా నవీన్, వెంకటేశ్వర రెడ్డి, యుగంధర్, రాము, కమిటీ సభ్యులు శ్రీకాంత్, గురుస్వామి రవి ఠాగూర్, ఆటో సంజీవ, నరసింహులు, కొండయ్య, నారాయణప్ప, అర్చకులు పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

హిందూపురం : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పలు పాఠశాలల్లో ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా అజీజీయా పాఠశాలలో సభ్యత్వ నమోదు అనంతరం ఉపాద్యాయులతో సమావేశం నిర్వహించారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, అంజన మూర్తి, రవిశేఖర్, శివన్న పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్



సమస్యల పరిష్కార వేదికలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ విజయ సారధి, ఆర్డీవో సువర్ణ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పనుల్లో పురోగతి చూపాలని, అందుకు ఆయా శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శాఖలోనూ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. గ్రీవెన్స్‌కు హాజరు కాని అధికారుల ఫైళ్లను పంపాలని సిపిఒను ఆదేశించారు. గ్రీవెన్స్‌లో అర్జీదారులకు సమస్య పరిష్కారంపై సమాచారం ఫోన్ ద్వారా తెలపాలన్నారు. పరిష్కారం కాని అర్జీలను ఎందుకు పరిష్కారం కాలేదో కూడా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, ల్యాండ్ సర్వే ఏడీ విజయశాంతి, ఎల్‌డిఎం రమణ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిఎంహెచ్ఒ మంజువాణి, ఐసిడిఎస్ అధికారి వరలక్ష్మి, డిఇఒ క్రిష్టప్ప పాల్గొన్నారు.

అడవికి నిప్పు మనిషికి ముప్పు పోస్టర్లు విడుదల

జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అడవికి నిప్పు మనిషికి ముప్పు గోడ పత్రికలను కలెక్టర్ టిఎస్.చేతన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరో నాలుగు నెలల్లో వేసవి ప్రారంభం అవుతుందని, పచ్చని చెట్లు ఉన్న అడవులకు నిప్పు పెట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అటవీ శాఖకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి అభిషేక్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, బుక్కపట్నం రేంజర్ యామిని సరస్వతి, ఫారెస్ట్ సెక్షన్ అధికారి చంద్ర నాయక్ పాల్గొన్నారు.

అమిదాలగొందిలో పింఛన్ల పరిశీలన

- పైలెట్‌ప్రాజెక్టుగా లబ్ధిదారుల వివరాల సేకరణ
- ఇంటింటికీ తిరిగిన అధికారులు

ప్రజాశక్తి-మడకశిర



పింఛన్ లబ్ధిదారులతో వివరాలు సేకరిస్తున్న అధికారులు

అనర్హుల గుర్తింపు పేరుతో పింఛన్ల పరిశీలనకు అధికారులు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం అమిదాలగొంది పంచాయతీ టిడి.పల్లి గ్రామ సచివాలయం-1 పరిధిలో సోమవారం ఉదయం అధికారులు బృందాలుగా ఏర్పడి పింఛన్ లబ్ధిదారులు ప్రతి ఒక్కరినీ కలిసి వివరాలు సేకరించారు. డీఆర్డీఏ పీడీ నరసయ్య, ఎంపీడీవో సోనియాబాయిలు సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలన చేశారు. ఈ సచివాలయం పరిధిలో 482 మంది పింఛనుదారులను సర్వే బృందం స్వయంగా కలిసి వారి ఆధార్, రేషన్‌కార్డులు, ఇతర వివరాలు అన్నింటినీ తీసుకున్నారు. ఇళ్ల వద్ద లేని వారికి ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. సర్వే బృందం వద్ద వివరాలు నమోదు చేసుకోవాలంటూ వారికి తెలియజేశారు. పారదర్శకంగా ఈ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీడీ నరసయ్య తెలిపారు. అర్హులు ఎవరికీ అన్యాయం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం ఎంపీడీవో రామారావు, రొద్దం ఎంపీడీవో రామకుమార్ డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

ఔషధ నియంత్రణ అధికారుల తనిఖీలు

అనిల్ మెడికల్ షాప్‌కు షాకాజ్ నోటీసు - ప్రజాశక్తి కథనానికి స్పందన



సమావేశంలో మాట్లాడుతున్న ఏడి రమేష్ రెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలో ఔషధ నియంత్రణ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. కాలం చెల్లిన మందులను విక్రయించిన అనిల్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. పట్టణంలో షానవాజ్ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న అనిల్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకులు కాలం చెల్లిన మందులను గత గురువారం విక్రయించారు. ఈ మందులు తీసుకున్న అంగన్వాడీ కార్యకర్త తహసిన్ బాను అస్వస్థతకు గురైంది. ఈ ఘటనపై అదే రోజు "కాలం చెల్లిన మాత్రలు మింగి మహిళకు అస్వస్థత" అనే శీర్షికతో సమస్యను ప్రజాశక్తి వెలుగులోకి తీసుకువచ్చింది. దీనిపై స్పందించిన ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ ఇన్స్‌పెక్టర్ హనుమన్నలు పట్టణంలో పలు మెడికల్ షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కాలం చెల్లిన మందులను విక్రయించిన అనిల్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌ను తనిఖీ చేసి కాలం చెల్లిన మందులు విక్రయించినట్లు రుజువు కావడంతో వారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీనిపై ఏడీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాలం చెల్లిన మందులు విక్రయించిన మెడికల్ షాపు నిర్వాహకులకు వివరణ కోరుతూ నోటీసు జారీ చేశామన్నారు. మెడికల్ షాపు నిర్వాహకులు ఔషధ నియంత్రణ శాఖ నిబంధనలకు లోబడి మెడికల్ షాపు నిర్వహణ ఉండాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు తీసుకున్న ప్రతి మందుకూ తప్పనిసరిగా కంప్యూటర్ బిల్లులు ఇవ్వాలన్నారు.

పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మండలంలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం రమామణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రము ఖ పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్‌నాయుడు మానసిక ఉల్లాసం, మొక్కల పెంపకం, పర్యావరణంపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి జన్మదినం రోజున మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం చెట్లు, అడవులను రక్షించుకుంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పిఇటి సూర్యనారాయణ, రామ్మూర్తి, సురేష్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-హిందూపురం



మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న కార్మికులు

మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న నీటి సరఫరా, లైటింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం విధులు బహిష్కరించి సమ్మె నోటీసు అందజేశారు. ఎన్నో ఏళ్లుగా తక్కువ వేతనాలతో పని చేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. టెక్నికల్ కార్మికులకు రూ.29,200, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ 24,500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏడాదికి 72 రోజులు సెలవులు లేదా వేతన పని దినాలుగా ప్రకటించాలని కోరారు. విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీటితో పాటు మిగిలిన సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.రఘు, కె.కోటేశ్వర్, కె.బాబా, కె.కగ్గల్లప్ప, ఎస్.అంజి, క్రిష్ణ, శీన, జనార్దన్, నాగరాజు పాల్గొన్నారు. కార్మికుల సమ్మె విషయంపై కమిషనర్ సంఘం శ్రీనివాసులు స్పందించారు. సమస్యలను ఉన్నాతాధికారులకు వివరించామని తెలిపారు.

కళారంగాల్లోనూ ప్రతిభ చాటాలి

ప్రజాశక్తి-బుక్కపట్నం



ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు కళా రంగాల్లో ప్రగతి సాధించాలని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాల నందు ఉమ్మడి జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విద్యార్థుల శాస్త్రీయ, జానపద నత్యాలు సందేశాలతో కూడిన నత్య నాటకాలు, సంగీతం, డాన్స్ తదితర ప్రదర్శనలు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాప్తాడు పాఠశాల నుంచి డి.కీర్తన, అకిరానందన్, భవిష్ కుమార్, రాయదుర్గం గర్ల్స్ హైస్కూల్ నుంచి సాయి శ్రీ దీప్తి, బుక్కరాయసముద్రం నుంచి గంగమ్మ, శ్వేత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, పీడీ రామకృష్ణ, గోవిందరాజులు, శ్రీనివాసులు రాధిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగుదారుల హద్దుల మేరకు సర్వే చేయాలి

ప్రజాశక్తి-రొద్దం



తహశీల్దార్ నాగేంద్రకు వినతి ఇస్తున్న నాయకులు

సాగుదారుల హద్దుల మేరకు సర్వే చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ నాగేంద్రకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ కోగిర రెవెన్యూ పొలంలో సుమారు 150 మంది భూమిలేని దళిత, గిరిజన, వెనుకబడిక కులాల వారు దాదాపు 20 ఏళ్ల నుంచి ప్రభుత్వ భూమి 500 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారన్నారు. సాగుదారుల హద్దుల మేరకు సర్వేకు అనుమతించి తదుపరి చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ అసైన్మెంట్ పట్టా కోసం దరఖాస్తు చేసుకున్న వారు, సాగుదారుల విజ్ఞప్తుల మేరకు ఇప్పటికే సర్వే అధికారులకు సాగు భూముల హద్దులు గుర్తించాలని ఆదేశించామన్నారు. ఈ నెల 11వ తేదీ సర్వేకు 6 బృందాలను ఏర్పాటు చేశామని, అనంతరం ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాగుదారుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. మరింత సమాచారం కోసం సర్వే అధికారులను కలవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఫకృద్దీన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లు నాణ్యతగా చేపట్టాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి


సీసీ రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే సిఎం చంద్రబాబు మార్క్ అభివృద్ధి కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలంలోని కుంటిమద్ది గ్రామంలో సోమవారం రూ. 36.5 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె స్థానిక టిడిపి నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గత ఐదేళ్లలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చంద్రబాబు సిఎం అయ్యాకనే గ్రామాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో సుమారు రూ. 30 కోట్లతో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేదని.. మీకు ఎక్కడైనా నాణ్యత లేదనిపిస్తే.. అక్కడే ప్రశ్నించవచ్చని ఎమ్మెల్యే గ్రామస్తులకు తెలిపారు.

రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి


పంట పొలాలను పరిశీలిస్తున్న ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-పరిగి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని వైసిపి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ విమర్శించారు. ఆమె సోమవారం మండలంలోని ఊటకూరు, తదితర గ్రామాల్లో పర్యటించి వరి, కంది, మిరప పంట పొలాలను పరిశీలించారు. ఆయా పంటలు సాగు చేసిన రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చలో జిల్లా కేంద్రం పేరుతో వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 13వ తేదీ జిల్లా కేంద్రంలో రైతు సమస్యలపై కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామని ఆమె తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కదిరి టౌన్

మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ పిలుపు మేరకు సోమ వారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన దీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ టెక్నికల్, నాన్ టెక్నికల్ కార్మికులకు రూ. 29,200, రూ. 24,500 వేతనం, 15 ఏళ్లు పైబడిన కార్మికుల క్రమబద్ధీకరణ, సెలవులు, విధి నిర్వహణలో మృతిచెందిన కార్మికుని కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, అంగవైకల్యం పొందిన వారికి రూ. 5 లక్షలు, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, సీనియారిటి ప్రాతిపదికన వేతనాలు, హెచ్ఆర్ పాలసీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి 'బత్తల' రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి-కదిరి టౌన్

వైసిపి రాష్ట్ర బిసి ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్ సోమవారం గాండ్లపెంట మండలంలోని చిన్నమిట్ట గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయానికి రూ. లక్ష విరాళం ఇచ్చారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కోసం మరింత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిన్నమిట్ట అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా గ్రామైక్య సంఘం మహిళా అధ్యక్షురాలి ఎన్నిక
అన్యాయం చేశారంటూ మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక ఐకెపి వెలుగు కార్యాలయంలో సోమవారం గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలి ఎన్ని కను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించారు. కొందరు టిడిపి నాయకులు ఐకెపి ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించకుండా అధ్యక్షురాలిగా రాధను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గతంలో పలుమార్లు ఈ ఎన్నికను నాగమణితో పాటు కొందరు మహిళా సంఘం సభ్యులు పోటీ పడి అడ్డుకున్నారు. దీంతో వాయిదా పడుతూ వస్తోంది. ఈ క్రమంలో సోమవారం పథకం ప్రకా రం ఎవరికీ తెలియకుండా మహిళా సంఘాలతో సంతకాలు పెట్టించుకుని ఈ ఎన్నికను ఏకపక్షంగా నిర్వహించినట్లు సమాచారం. ఎన్నిక విషయం నాగమణికి, మహిళా సంఘాల సభ్యులకు తెలియ డంతో వారు ఐకెపి కార్యాలయం వద్దకు చేరుకుని తమకు తెలియకుండానే ఎలా ఎన్నికలు నిర్వహిం చారని వాపోయారు. ఆమె వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ విషయం తెలిసి సిఐ ఇందిర, పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెని అడ్డుకొని అక్కడి నుంచి పంపించి వేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళా సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి అధ్యక్షురాలిని ఎన్నుకోవాలని ఆమె కోరారు.

రైతుల భూములు వెనక్కి ఇవ్వాలి

ప్రజాశక్తి-పరిగి

మండలంలో ఎస్ఇజెడ్(సెజ్) పేరుతో రైతుల నుంచి సేకరించిన భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని సెజ్ భూ నిర్వాసిత రైతులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. పరిగి, పాపిరెడ్డిపల్లి, జంగాలపల్లి, ధనాపురం, శ్రీరంగరాజపల్లి గ్రామాల రైతుల నుంచి 2006లో సుమారు 600 ఎకరాలు తీసుకున్నారన్నారు. అప్పట్లో ప్రభుత్వం వారికి ఎకరాకు రూ. 3 లక్షలు ఇస్తామని చెప్పి ఆ మేరకు నష్టపరిహారం ఇవ్వకుండానే భూములను స్వాధీనం చేసుకుం దన్నారు. ఆ భూముల్లో ఇప్పటి వరకూ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. దీంతో భూమి కోల్పోయిన రైతులు సరైన నష్టపరిహారం అందక, ఉద్యోగాలు రాక జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. కావున ప్రభుత్వం స్పందించి రైతుల భూములను రైతులకు వెనక్కి ఇవ్వాలని లేనిచో భూ పోరాటాలతో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


తహశీల్దార్‌కు వినతి ఇస్తున్న భూనిర్వాసిత రైతులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఈఎస్ వెంకటేష్, సాంబశివ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న భవన నిర్మాణ కార్మికులు, సిఐటియు నాయకులు

1214 మెమోను రద్దు చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం పుట్టపర్తిలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్ టిఎస్.చేతన్‌కు వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ కార్మికులు సుదీర్ఘ పోరా టాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా 1214 మెమోను తీసుకురావడం బాధాకరమన్నారు. కావున ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పథకాలను కొనసాగించి గత ఐదేళ్లలో పెండింగ్ క్లైంలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభు త్వం వెల్ఫేర్ బోర్డు నుంచి పక్కదారి పట్టించిన రూ. 1281 కోట్లను తిరిగి వెల్ఫేర్ బోర్డుకు చెల్లించాల న్నారు. ఆయా సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి ముత్యాలు, కొండా వెంకటేష్, రమాదేవి, నాగమణి, శ్రావణి, స్వర్ణలత, రమాదేవి, వెంకటేష్, బాబయ్య, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ విజయంపై యుటిఎఫ్ హర్షం

ప్రజాశక్తి-పెనుకొండ


పెనుకొండలో సంబరాలు చేసుకుంటున్న యుటిఎఫ్ నాయకులు

పిడిఎఫ్ ఎమ్మెల్సీగా బొర్రా గోపిమూర్తి విజయం పట్ల సోమవారం పట్టణంలో యుటిఎఫ్ నాయ కులు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి, సంక్షేమానికి జీవితాన్ని త్యాగం చేసిన చెన్నుపాటి లక్ష్మయ్య జయంతి రోజున పిడిఎఫ్ ఎమ్మెల్సీగా గోపిమూర్తి విజయం సాధించడం ఉపాధ్యాయ లోకానికే గర్వించదగ్గ విషయం అన్నారు. చెన్నుపాటి ఆశయాల సాధనకు గోపిమూర్తి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద చెన్నుపాటి లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణస్వామి, కృష్ణానాయక్, నబి, రమేష్, రవీంద్రనాథ్, ఉపేంద్ర, గంగాధర్, ఆదిజినేష్, నరసింహులు, రాజశేఖర్, గోవిందప్ప, సత్యమయ్య, వెంకటేష్, శ్రీనివాసులు, నరేష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : పిడిఎఫ్ ఎమ్మెల్సీగా బొర్రా గోపిమూర్తి విజయం పట్ల యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, కార్యదర్శులు తాహిర్‌వలి, వైవి సుబ్బారెడ్డి స్థానిక ఎంఆర్‌సి ఆవరణలో హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు జిల్లా నాయకులు మల్లికార్జున, ఆజంబాషా, సునీల్‌కుమార్, మండల నాయకులు నాగరాజు, ఖాదర్‌బాషా, ఖాజా, రమణనాయక్, రవివర్ధన్‌రెడ్డి, నజీర్, మహబూబ్‌బాషా, సంతోష్, గణేష్, మనోహర్, బాలాజీ నాయక్, షరీఫ్, హనీఫ్, రాంప్రసాద్‌నాయక్, భార్గవ, ఇర్ఫాన్, బ్రహ్మేంద్ర, సుబ్బయ్య, పవన్‌కుమార్, ప్రసాద్, ఖాజాపీర్, కిషోర్, ఆయూబ్‌బాషా పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవినీతిని సహించం:ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

ఉపాధి హామీలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు హెచ్చరిం చారు. పట్టణంలోని జీవనోపాధుల కేంద్రం కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో మాదిరిగా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు జరగకపోయినా బిల్లులు పెట్టడం సరికాదన్నారు. జీవో 52 ప్రకారం రూ. లక్షకు మించి అవినీతి చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారన్నారు. అర్హులైన రైతులకు పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతో దీనిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పేదల ఆర్థికాభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు ఉపాధిహామీని బలోపేతం చేస్తున్నారని, అవకతవకలకు పాల్ప డితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, ఎపిడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎపిఒలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి:ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్



మాట్లాడుతున్న ఎస్పీ రత్న, ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎఎస్పీ ఆర్ల శ్రీనివాసులు.

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో అందిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫ రెన్స్ హాలులో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో వినతులు స్వీకరించి, వారి సమస్యలు విన్నారు. ముందుగా మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తూ వారి అర్జీలను ఎస్పీ పరిశీలించి వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఆన్‌లైన్ మోసాలు, భూ సమస్యలు, దంపతుల గొడవలు, అత్తారింటి వేధింపులు, తదితర సమస్యలపై మొత్తం 70 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో ఎఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఎస్‌బిఐ సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి :ఎస్పీ

క్రమశిక్షణతో విధులు నిర్వహించడంతో పాటు విఐపిల భద్రత విషయంలో పిఎస్ఒలు ఎంతో కీలకంగా ఉండాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. జిల్లా పరిధిలో విఐపిల వద్ద విధులు నిర్వహి స్తున్న పిఎస్ఒలకు పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి సోమవారం ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచి ఆహార అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపడుకోవాలన్నారు. విఐపిల రక్షణలో అలసత్వం వహించరాదన్నారు. విఐపిలను కలవడానికి ఎవరు వస్తున్నారో నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఆర్ఐలు మహేష్, వలి, ఆర్ఎస్ఐ వీరన్న, పిఎస్ఒలు పాల్గొన్నారు.

లక్ష్యాలను సాధించే దిశగా చదవాలి

పోలీసు కుటుంబాల పిల్లలు బాగా చదివి లక్ష్యాలను సాధించాలని ఎస్పీ వి.రత్న ఆకాంక్షించారు. టెన్త్, ఇంటర్, డిగ్రీలో 90 శాతం పైబడి మార్కులు సాధించిన పోలీసు కుటుంబాలకు చెందిన 50 మంది పిల్లలకు పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ మెరిట్ స్కాలర్ షిప్, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదిగేలా చదవాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, రాష్ట్ర పోలీస్ అధికారుల కమిటీ మెంబర్ సూర్య కుమార్, ఆర్ఐలు మహేష్, వలి, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రదీప్‌సింగ్, ఎఆర్ ఎఎస్ఐ షౌకత్ అలీ, శ్రీరాములు పాల్గొన్నారు.

గాండ్లపెంట ఎస్ఐగా ఇషాక్‌బాషా

ప్రజాశక్తి-గాండ్లపెట



మండల నూతన ఎస్ఐగా సోమవారం ఎ.ఇషాక్‌బాషా బాధ్యతలు చేపట్టారు. ముదిగుబ్బ మండ లంలో పని చేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, ఫ్యాక్షన్ గొడవలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. నూతన ఎస్ఐకి ఎఎస్ఐ రంగా, జమ్మేదారులు తిరుమలరెడ్డి, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు భాస్కర్, రాజు, శ్రీనివాసులు, బాషా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా చంద్రశేఖర్

ప్రజాశక్తి-బత్తలపల్లి

ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యా యుడు ఉమ్మల చంద్రశేఖర్ ఎంపికైనట్లు తెలిపారు. బత్తలపల్లిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు బుల్లా రాజారావు నా సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా నియమించి ఉత్తర్వులు పంపారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ వర్గాలకు లబ్ధి చేకూరేలా పని చేస్తానని తెలిపారు. నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు గోనుగుండ్ల విజయకుమార్, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

30 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ నారాయణప్పతో పాటు దాదాపు 30 కుటుంబాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. నారాయణప్పతో పాటు 30 కుటుంబాలు సోమవారం స్థానిక ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో టిడిపిలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పని చేయాలని పార్టీలో అందరికీ సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ బలోపే తమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

ప్రజాశక్తి-గుడిబండ



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఒ శాంతలక్ష్మి

బాల్య వివాహాలను అరికట్టి బాల్యాన్ని రక్షిద్దామని సిడిపిఒ శాంతలక్ష్మి పిలుపునిచ్చారు. మండ లంలోని ఎస్.రాయపురం జడ్పీ హైస్కూల్ ఆర్‌డిటి, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఒ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని మండలంగా మండలంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఆర్‌డిటి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ బాలలు జాతీయ సంపద అని, వారిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రామ్మూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమ లమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు లలిత, నరసమ్మ, ఇందిరమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి సవిత నివాళి

ప్రజాశక్తి-పెనుకొండ

మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని కొండపల్లి వద్ద ఉన్న రామచంద్రారెడ్డి ఘాట్‌ను బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత సందర్శించారు. మంత్రి తన తండ్రి రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట సోదరుడు నాగరాజు, రాంపురం సర్పంచి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని టిడిపి కార్యాల యంలో మంత్రి భర్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్.రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, అశ్వర్థనారాయణ, కన్వీనర్లు శ్రీరాములు, సిద్ధయ్య, కౌన్సి లర్ హనుమంతు, త్రివేంద్ర, ప్రసాద్, అస్లాం, షౌకత్, సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివా సులు, చెంద్రాయుడు, కురుబ రామాంజనేయులు, శ్రీదేవి, సోము, అంజేనాయక్, గోపాల్, సాయి, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.


రామచంద్రారెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ కిందపడి విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన రిషిత(15) ఇసుక ట్రాక్టర్ కిందపడి మృతి చెందింది. పెన్నా నది నుంచి ఇసుక తెచ్చేందుకు ఆదివారం రాత్రి రిషిత తల్లిదండ్రులతో కలిసి వెళ్లింది. ఇసుక లోడు చేసిన అనంతరం బయల్దేరిన ట్రాక్టర్ ట్రాలీలో ఇసుకలో కూర్చుని ప్రయాణించింది. మార్గమధ్యలో రిషిత చేతిలో ఉన్న మొబైల్ కింద పడడంతో ఆమె కిందకు దూకడంతో టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో తల్లిదండ్రులు రాత్రివేళలోనే పూడ్చిపెట్టారు. ఉదయం పోలీ సులకు ఈ విషయం తెలియడంతో ఆరా తీశారు. తహశీల్దార్ నాగేంద్ర, ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించి ఆ తర్వాత వారికి మృతదేహాన్ని అప్పగించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

పాపాగ్ని నదిలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండలంలోని పెడబల్లి గ్రామం వద్ద ఉన్న పాపాగ్ని నదిలో ఓ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు. నదిలోకి సోమవారం చేపల వేటకు వెళ్లిన వారు మృతదేహాన్ని గుర్తించి సమా చారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుని వివరాల కోసం ఆరా తీసి గాండ్లపెంట మండలంలోని కురుమామిడి పంచాయతీలోని గుట్టకిందపల్లి గ్రామానికి చెందిన లక్ష్మిరెడ్డిగా గుర్తించారు. మృతునికి మతిస్థిమితం సరిగా లేనందున ఊరూరూ తిరిగేవాడని బంధువులు తెలిపారని, కాలినడకన నది దాటుతుండగా ప్రమాదవశాత్తూ మరణించి ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై కేసు

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని చిత్రావతి నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. ఎస్ఐ సోమవారం విలేకరు లతో మాట్లాడుతూ చిత్రావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడులు చేశామన్నారు. ఒక జెసిబి, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

బాలికపై లైంగిక దాడి ఘటనలో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-పుట్టపర్తిరూరల్

మండలంలో ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో ఈడిగ సూర్యనారాయణను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు రూరల్ సిఐ సురేష్ తెలిపారు. డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రూరల్ సిఐ సురేష్, ఎస్ఐ లింగన్న, బుక్కపట్నం ఎస్ఐ కృష్ణమూర్తి సిబ్బందితో కలిసి బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని మండలంలోని గంటల మారెమ్మ ఆలయం వద్ద సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపారు. నిందితుడిని అరెస్టు చేసి సిఐ, ఎస్ఐలు, సిబ్బంది రహంతుల్లా, రమేష్‌బాబు, రాందాస్‌నాయక్, భరద్వాజ్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.

పేకాట జూదరులు...

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని జమ్మలబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులతో కలిసి దాడులు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 7,150 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజకుళ్లాయప్ప తెలిపారు. జూదరులు జయరాం, రామప్ప, శివన్నలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

నాటుసారా విక్రేతలు...

ప్రజాశక్తి-కదిరిటౌన్

మండలంలోని బాలప్పగారిపల్లి తండాకు చెందిన బుక్యాగోపాల్ నాయక్, బాలాజీనాయక్ నాటుసారా విక్రయిస్తుండగా సోమవారం అరెస్టు చేసి వారి నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి తెలిపారు. వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్‌కు ఆదేశించారన్నారు. దాడుల్లో సిఐ వీరారెడ్డి, ఎస్ఐ శ్రీధర్, సిబ్బంది భీమలింగారెడ్డి, బాషా, వెంకటరామిరెడ్డి, రమణ నాయక్ పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

ప్రజాశక్తి-రొద్దం


మాలధారులకు భోజనం వడ్డిస్తున్న వెంకటేశ్వరరావు

రొద్దంలో అయ్యప్ప మాలధారులకు సోమవారం మధ్యాహ్నం బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నదానం(బిక్ష) ఏర్పాటు చేశారు. ముందుగా అయ్యప్పస్వామి పూజ నిర్వహిం చారు. అనంతరం అయ్యప్పమాలధారులకు మంత్రి భర్త వెంకటేశ్వరరావు బిక్ష వడ్డించారు. కార్యక్రమం లో మండల నాయకులు చిన్నమంతూరు పవన్, హరీష్, శ్రీనాథ్ గుప్తా, ఐటిడిపి స్టేట్ సెక్రటరీ పెద్దగువ్వలపల్లి పవన్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

తలుపుల : తలుపులలో సోమవారం అయ్యప్ప మాలధారులు అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

In The Court of The Principal District Judge, Ananthapuramu
G.W.O.P. No. 72/2024.
(in the matter of Granting Permission to the Petitioner who is a Natural Guardian and Grand Mother by Appointing has on a Guardian to The Minors Grandson ie.Namely 1.B.N.Bhanu Teja and Grand daughter 2.B.N.Manasa Teja in tha Petition Schedule Propertys)

Between:
Harijana Narasamma W/o H.Kristappa, Anganwadi Teacher, Rtd, R/o Vinayaka Nagar, Kirikera, Hindupur (M), Sri Satya Sai Dist.
...Petitioner

AND

To Whom So Ever it May Concern
...Respondant

ప్రకటన

పై తెలిపిన కోర్టునందు పిటిషనర్ దాఖలు చేసుకున్న అర్జీ మేరకు, పిటిషనర్ కుతూరు కె.మమత మరియు అల్లుడు బి.ఎన్.నాగరాజు ఇరువురు తేది:15/06/2018 మరణించినారు. వీరి మరణానంతరము పిల్లలను ఇరువురికి పిటిషనర్ సంరక్షణలో వున్నారు. వీరి సంబంధించిన స్థిర, చర ఆస్థులు ఇరువురి సంరక్షణ, గార్డియన్ కొరకు కోర్టు నందు వేసిన అర్జీనందు ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల పై తెలిపిన కోర్టు నందు తేది:18/12/2024న ఉదయం 10:30 గం॥లకు ప్రత్యేక్షంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి వారి ఆక్షేపణలు తెలుపగలరు. అట్లు ఆ దినం హాజరు కాని యెడల కోర్టు వారు పిటిషనర్ దాఖలు చేసిన అర్జీ మేరకు తీర్మానింతురు అని తెలపడం అయినది.

SCHEDULE

A-SCHEDULE

House site situated in RD of Sri Sathya Sai Puttaparthi and SRD of d Hindupuram in Kirikera village Hindupur Mandal with following Particulars.

Babu	Sy.No	Extent	Plot No.	Boundaries
	214-1B	0.02 cents	85	

B-SCHEDULE

1.Cash of Rs.14,000-00 Stands in the name of K.Mamatha at union Bank of India, Kirikera Branch, Hindupur Mandal.
2.Cash of Rs.18,000-00 stands in the name of K.Mamatha at State Bank of India,. Hindupur Branch bearing A/c No.87924440797.

ఇట్లు
పిటిషనర్ పరం వకీలు
యం.సుధాకర్,
అడ్వకేట్, అనంతపరం. సెల్:99590141416

బాలిక అదృశ్యం..

పోలీస్ స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన

ప్రజాశక్తి-మడకశిర

కూతురు ఆచూకీ కనిపెట్టాలని కోరుతూ సోమవారం ఓ బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. బాలిక తల్లిదండ్రులు తెలిపిన వివరాలు.. పట్టణ పరిధిలోని బేగార్లపల్లి గ్రామానికి చెందిన తమ 16 ఏళ్ల కూతురిని ఎవరో కిడ్నాప్ చేశారన్నారు. దీంతో మూడు రోజుల క్రితమే పోలీసులను ఆశ్రయించామన్నారు. అయితే పోలీసులు పట్టించుకోవడం లేదని బాలిక తల్లి శైలజ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తర్వాత బాలిక తండ్రి జయరామప్ప సైతం పోలీస్ స్టేషన్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకోగా అక్కడున్న వారు అడ్డుకున్నారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని రూరల్ సిఐ రాజకుమార్ బాలిక తల్లిదండ్రులకు సూచించారు.

మా భూమి మాకు ఇప్పించండి సారూ...

ప్రజాశక్తి-సోమందేపల్లి

మా భూమి మాకు ఇప్పించాలని కోరుతూ సోమవారం మండలంలోని కొలింపల్లి గ్రామానికి చెందిన సుబ్బన్న భార్య నరసమ్మ, ఆమె కుటుంబ సభ్యులు తహశీల్దార్ రెడ్డిశేఖర్‌కు వినతి పత్రం ఇచ్చారు. వివరాలు.. 2.13 ఎకరాల భూమిని సుబ్బమ్మ చాలా కాలంగా సాగు చేసుకుంటుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉండగా వారు పెళ్లి చేసుకొని వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆ భూమి బీడుగా ఉండడంతో అదే గ్రామానికి చెందిన వారి సమీప బంధువు సుబ్బమ్మను ఏమార్చి రికార్డులు మర్చాడు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-హిందూపురం

ఇటీవల హత్యకు గురైన ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి, న్యాయవాది రాజ్ సంపత్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని సద్భావనా సర్కిల్లో అన్నదానం నిర్వహించారు. రాజ్ సంపత్ మిత్ర బందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిరుపేద కుటుంబంలో జన్మించి విద్యార్థి సంఘం జాతీయ నాయకుడిగా, న్యాయవాదిగా ఎదిగిన రాజ్ సంపత్ ఇటీవల దారుణ హత్యకు గురికావడం చాలా బాధాకరమంటూ విచారణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వంశీకష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు బాబావలి, ఎంఎస్ఎఫ్ రవికుమార్, న్యాయవాది రకీబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహీం, మూర్తి, దాదు, కిరణ్, లోకేష్, బాషా, అబుబకర్ పాల్గొన్నారు.

తుంపర్తిలో పోలీసుల గ్రామసభ

ప్రజాశక్తి-ధర్మవరంరూరల్

రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తుంపర్తి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు గొడవలకు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మట్కా, పేకాట, జూదం, తదితర అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. మద్యం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించాలని సూచించారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించండి

ప్రజాశక్తి-తనకల్లు



తహశీల్దార్ శోభాసువర్ణమ్మకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మండలంలోని తవలం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిపిఎం, రైతు సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ శోభాసువర్ణమ్మకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడ పని చేసిన కొందరు అధికారులు లంచాలకు అలవాటు పడి అక్రమార్కులు ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా అమ్ముకుంటున్నా పట్టించుకోలేదన్నారు. పేద ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను కొందరు నాయకులు ప్లాట్లు వేసి లక్షలు గడించారన్నారు. ఆ భూములపై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన అధికారులు, కబ్జాదారుపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వివి. రమణ, సిపిఎం నాయకులు శివన్న, సిఐటియు నేత వేమన్న, కాంగ్రెస్ మండల కన్వీనర్ పారేసు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం వైసిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ మహేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ స్పందించి ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం ప్రజలు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు పట్టణంలో ఒక ఎకరా స్థలం కేటాయించి అందులో భవనం కట్టించి దానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌గా నామకరణం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు ఎం. చౌడప్ప, దేవరకొండ రమేష్, కునుతూరు గోపాల్, గుజ్జల బొమ్మన్న, సాకే వెంకటేష్, ఎన్.రామాంజనేయులు, మల్లెల పెద్దన్న, పోతల కుళ్లాయప్ప, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

పొలం విషయంలో మహిళ ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న మంజులను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-పెనుకొండ

భూమి విషయంలో రెవెన్యూ అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని మనస్థాపం చెందిన ఓ మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు.. శెట్టిపల్లి గ్రామానికి చెందిన అర్చనకు 28 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిని అర్చన భర్త రామకృష్ణారెడ్డి వారి తాతల కాలంలో కరణం వెంకోబారావు నుంచి కొనుగోలు చేశారు. అప్పటినుంచి వీరి స్వాధీనంలోనే ఉంది. అయితే రెవెన్యూ అధికారులు ఈ భూమిని స్వాధీనం చేసుకునేందుకు సోమవారం పోలీసులతో వచ్చి కొలతలు వేశారు. కోర్టు తీర్పు వచ్చేంత వరకూ ఆగాలని చెప్పినా అధికారులు వినకపోవడంతో అర్చన ఆడబిడ్డ మంజుల ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

ఆ భూమి వారిది కాదు : ఆర్ఐ

నకిలీ పత్రాలు సృష్టించి బుక్కపట్నం రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ భూమి వారిది కాదని ఆర్ఐ భాస్కర్‌రెడ్డి చెప్పారు. భూమి విషయం కోర్టులో ఉన్నందున తాము సర్వే చేయకుండా వెనుతిరిగామని, ఆ తరువాత కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆ భూమిని జెసిబితో శుభ్రం చేసి మొక్కలు పెట్టేందుకు సిద్ధం కాగా అడ్డగించామని తెలిపారు. కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకుంటామని ఆర్ఐ తెలిపారు.

భూమి సమస్యలో న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

నాలుగెకరాల భూమికి మొత్తం డబ్బు తీసుకుని రిజిస్టర్ చేయించడం లేదని న్యాయం చేయాలని కోరుతూ బాధితులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చారు. వారు తెలిపిన వివరాలు.. ధర్మవరం మండలంలోని పోతులనాగేపల్లి గ్రామానికి చెందిన గాదికుంట సరస్వతికి బత్తలపల్లి మండలంలోని నల్లబోయినపల్లి గ్రామానికి చెందిన బి.శైలజ గతేడాది ఏప్రిల్ 26వ తేదీ రూ. 18.40 లక్షలకు 4 ఎకరాల భూమిని విక్రయించారు. శైలజ ఆ మొత్తాన్ని తీసుకొని గాదికుంట సరస్వతి పేరుపై శాశ్వత విక్రయ ఖరారు నామా చేయించారు. అయితే ఆ తర్వాత రిజిస్టర్ చేయించడానికి రాకుండా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. డబ్బు తీసుకున్న శైలజ నుంచి తమకు భూమిని రిజిస్టర్ చేయించాలని వారు కలెక్టర్ టిఎస్.చేతన్‌కు విన్నవించారు.

విద్యా సామగ్రి పంపిణీ



విద్యాసామగ్రి పంపిణీ చేసిన బాబా భక్తుడు రామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-కొత్తచెరువు

మండలంలోని బండ్లపల్లి పంచాయతీలోని ఎర్రపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు కిద్మత్ ఏ కల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయిబాబా భక్తుడు రామ్‌ప్రసాద్ 50 మంది విద్యార్థులకు పలకలు, రైటింగ్ ప్యాడ్స్, నోటు పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్, రవికుమార్, షామీర్, జావిద్, పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల నిర్మాణాలు

ప్రజాశక్తి-బుక్కపట్నం

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సొంత స్థలం ఉన్న వారికి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇంటి నిర్మాణాలకు దరఖాస్తులు ఆహ్వానించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం కోసం ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంక్ ఖాతా, తదితర వాటితో హౌసింగ్ ఆఫీస్‌లో దరఖాస్తు సమర్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారు కుల ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వరిలో పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని పోట్లమర్రి, గరిశలపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పొలంలో సోమవారం వ్యవసాయ అధికారులు పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎఒ బి రెడ్డి, ఎఎస్ఒ లక్ష్మీనరసింహాశర్మ, ఎఇఒ ఉపేంద్రరెడ్డి, బీమా అధికారులు చంద్రమోహన్, మంజునాథ్, చాంద్‌బాషా, విఎస్ఎ ముత్యాలప్ప, ఎంపిఇఒ రవి, రైతులు జ్వాలా ప్రభావతి, పోతులయ్య పాల్గొన్నారు.

భూ తగదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

ప్రజాశక్తి బత్తలపల్లి

గ్రామాలలో ఇరుగు, పొరుగు వారితో రస్తా, భూ తగాదాలు పెట్టుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దని సిఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని వెంకటగారి పల్లి గ్రామంలో సోమవారం వారు పర్యటించారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రస్తా, భూ తగాదాలను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. అందరూ ప్రశాంత వాతావరణంలో జీవించడం నేర్చుకోవాల న్నారు. గ్రామాలు బాగుంటేనే మండలం బాగుంటుంది తెలిపారు. అనంతరం గ్రామంలో రాస్తా, భూ తగాదా ఉండి పైపులు ధ్వంసం చేసుకున్న ప్రదేశాన్ని పరిశీలించారు. గ్రామంలో పోలీసులతో పుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.

అడవి బ్రాహ్మణపల్లి తండాలో గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని అడవి బ్రాహ్మణపల్లితండాలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. అందులో ఎంపిపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కారమయ్యేలా చూస్తామని వారు తెలిపారు. సచివాలయం సిబ్బందితో మాట్లాడారు. అనంతరం యోగివేమన జలాశయాన్ని పరిశీలించి మంత్రి ద్వారా నీటిని విడుదల చేయిస్తామని తెలిపారు. వారితో పాటు మండల కన్వీనర్ ప్రభాకర్, కోట్ల బాబి, సర్పంచి కుళ్లాయప్ప నాయక్, ఎంపీటీసీ తిరుపాలమ్మబాయి, భాస్కర్ నాయక్, మహేష్ నాయక్, సచివాలయం సిబ్బంది, నాయకులు ఉన్నారు.

గ్రీవెన్స్ అర్జీకి స్పందించిన కలెక్టర్

ప్రజాశక్తి-సోమందేపల్లి

కలెక్టరేట్‌లో ఇచ్చిన అర్జీపై స్పందించిన కలెక్టర్ టిఎస్.చేతన్ ఆదేశాలతో పాత డీలర్ నుంచి కొత్త డీలర్‌కు తూకం వేసే స్కేలు అందింది. వివరాలు.. మండలంలోని పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన పాత డీలర్ సుశీలమ్మ తనకు బఫర్ స్టాక్‌లో అన్యాయం జరిగిందని నూతన డీలర్‌కు తూకాల మిషన్ అప్పగించలేదు. దీంతో నూతన డీలర్ కృష్ణవేణి సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. స్పందించిన కలెక్టర్ తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిఎస్ఒను ఆదేశించారు. డిఎస్ఒ ఆదేశాల మేరకు సిఎస్‌డిటి మోహన్‌నాయక్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సహకారంతో పత్తికుంటపల్లి గ్రామం వెళ్లి నూతన డీలర్ కృష్ణవేణికి తూకాల మిషన్ అప్పజెప్పారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మురళి, కానిస్టేబుల్ భగవాన్, విఆర్వో నాగరాజు, విఆర్ఎ పాల్గొన్నారు.

విఒఎలను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

హైకోర్టు ఆదేశాల మేరకు విఒఎలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ టిఎస్.చేతన్‌కు అర్జీ ఇచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ విఒఎల విధులకు ఆటంకాలు కలిగించరాదని, తొలగింపు నకు గురి చేసిన డిఆర్‌డిఎ అధికారులపై చర్యలు తీసుకొని విఒఎల విధులకు రక్షణ కల్పించాలని కోరా రు. కార్యక్రమంలో వివో ఏ యూనియన్ జిల్లా కన్వీనర్ రంగనాయక కో– కన్వీనర్ వెంకట్రాముడు, సుజాత జిల్లా నాయకులు అశ్విని, మాధవి, కొండమ్మ, శకుంతల అంజి పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద వివోఏ లతో సిఐటియు నాయకులు